# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | ఆదివారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 231 | జూన్ 23, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## మిషన్ భగీరథ ఇంటింటా సర్వే 97 శాతం పూర్తి.

- రాబోవు రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సర్వే పూర్తి చేయాలి.
- క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి.
- మిషన్ భగీరథ ఇంటింటా సర్వే పై ఎంపీడీవోలు, ఎం.పీ ఓ మిషన్ భగీరథ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించిన కలెక్టర్.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: మెదక్ జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మెదక్ జిల్లా మిషన్ భగీరథ. నల్లా కనెక్షన్ల పై ఇంటింటా సర్వే నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు ప్రతి ఇంటికి అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలు కలవని. తాగు సరఫరా లేని ఆవాసాలు, ప్రాంతాలు,ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించిందని దీన్ని క్షేత్రస్థాయిలో నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసే దిశగా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,సంబంధిత ఎంపీడీవోలు,ఎంపిఓలు,మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

### చంద్రబాబు తో

## పోటీ పడే అవకాశం నాకు వచ్చింది...

### బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి వార్షికోత్సవంలో సీఎం రేవంత్




హైదరాబాద్:
ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషం. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారు.
ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం నాకు వచ్చింది.. అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలి. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని మా ప్రభుత్వం ఆలోచిస్తోంది. అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉంటుంది.. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుంది.. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్ కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతాం.. రాజకీయం, సంక్షేమం ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నా.

### ప్రకృతి పర్యాటకానికి

## సమర్ధవంతమైన ప్రణాళిక

**– రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**



హైదరాబాద్ :
తెలంగాణ వ్యాప్తంగా ఎకో టూరిజం (ప్రకృతి పర్యాటకం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నదని అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. పర్యావరణానికి, వన్య ప్రాణులకు ఏ మాత్రం హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఎకో టూరిజం పాలసీని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి సురేఖ తెలిపారు. శనివారం డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని అటవీ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎకో టూరిజం కన్సల్టేటివ్ కమిటి ఛైర్మన్, మంత్రి కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కన్సల్టేటివ్ కమిటి మెంబర్లు అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) పర్గెయిన్, పిసిసిఎఫ్ (కంపా) సువర్ణ, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా, స్టేట్ డైరక్టర్ ఫరీదా తంపల్, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ (ఎకో టూరిజం) ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రంజిత్ నాయక్‌బీబీ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సెక్రటరీ(అటవీ) శ్రీలక్ష్మి, సిసిఎఫ్ క్షితిజ, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ఛైర్మన్ ఇమ్రాన్ సిద్దిక్, ఎండోమెంట్స్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ జిఎం ఉపేందర్ రెడ్డి, సిబిఐ మెంబర్ శ్రీదేవి రావు, డిఎఫ్ఓలు శివ ఆశిష్ సింగ్, నవీన్ రెడ్డి, సిద్ధార్థ్ వి సింగ్, కిష్టా గౌడ్, రాహుల్ కె జాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, ఎకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సరికొత్తగా ఆవిష్కరించనున్నామని మంత్రి సురేఖ అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 12 సర్క్యూట్ లలో 40 ఎకో టూరిజం స్పాట్లను గుర్తించినట్లుగా మంత్రి సురేఖ తెలిపారు. అడ్వెంచర్, రిక్రియేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ అండ్ వైల్డ్ లైఫ్, హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని ఎకో టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఎకో టూరిజం పాలసీ రూపకల్పనలో అటవీ, దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖలను సమన్వయం చేసుకుంటూ, అడ్డంకులను అధిగమించుకుంటూ సాగాలని అటవీ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు. ఆర్కియాలజీ శాఖతో సంప్రదింపులు జరిపి రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాల్లో పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. గత ప్రభుత్వం ఎకో టూరిజం పాలసీ రూపకల్పన పేరుతో కాలయాపన చేసిందని మంత్రి విమర్శించారు. ఒడిషా, కర్నాటక రాష్ట్రాల్లో అమలవుతున్న ఎకో టూరిజం విధానాలను అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ఆ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో అధికారులు గమనించిన పరిస్థితులను ఇక్కడి పరిస్థితులతో బేరీజు వేసుకొని అత్యుత్తమ ఎకో టూరిజం పాలసీల రూపకల్పనకు కృషి చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. గతంలో జరిగిన సమావేశంలో ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతాలు, వన్యప్రాణుల, వలస పక్షుల ఆవాసాలు, జీవవైవిధ్య ప్రాంతాలు, వారసత్వ కట్టడాలున్న ప్రాంతాల్లో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి గారు సూచించిన విషయాన్ని మంత్రి సురేఖ అధికారులకు గుర్తు చేశారు. “రాష్ట్రవ్యాప్తంగా ఎకో టూరిజం స్పాట్లను అభివృద్ధి చేసేందుకు పిపిపి పద్ధతిలో నిధులను సమీకరించాలి. రాష్ట్రంలోని ప్రధాన నది అయిన గోదావరి నదీపరివాహక ప్రాంతంలోనూ, జలపాతాలు, నీటివనరులన్న ప్రాంతాల్లో ఎకో టూరిజం స్పాట్లను అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలి. విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా పథకాలు రచించాలి. ఎకో టూరిజం స్పాట్లకు సంబంధించిన సమస్త సమాచారాన్ని వెబ్ సైట్లలో అందించాలి. పూర్తిస్థాయిలో ఆన్లైన్ బుకింగ్ సదుపాయాన్ని కల్పించాలి. ఆయా పర్యాటక ప్రదేశాల్లో స్థానికులకు, మహిళా సంఘాలకు ఉపాధిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలి. అటవీశాఖ ఆధ్వర్యంలో స్టాళ్ళు ఏర్పాటు చేయాలి. సామాజిక బాధ్యతగా ఎకో టూరిజం స్పాట్లకు సెలబ్రిటీల ద్వారా ప్రచారం కల్పించాలి. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్వహణ ఉండాలి ప్లాస్టిక్ ఫ్రీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలి. ఏ చిన్న ప్రాణికి కూడా హాని కలగని విధంగా ఎకో టూరిజం పాలసీ రూపకల్పనను చేపట్టాలి” అని మంత్రి సురేఖ అధికారులకు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎకో టూరిజం పాలసీని రూపొందించే దిశగా కన్సల్టేటివ్ కమిటి ఒకడుగు ముందుకు వేసిందని మంత్రి సురేఖ తెలిపారు. ఈ సమావేశంలో క్రోడీకరించిన సమాచారాన్ని సీఎం గారి దృష్టికి తీసుకుపోయి విధివిధానాలు ఖరారు చేసిన తర్వాత మరోమారు కన్సల్టేటివ్ కమిటి సమావేశమవుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

### మొలచింతల పల్లి ఆదివాసీ బాధిత మహిళను

## పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..



బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.. రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఇటువంటి ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చెంచు మహిళపై జరిగిన దాష్టీకాన్ని హేయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు. నలుగురు వ్యక్తులు బాధిత మహిళలపై పాశవికంగా దాడి చేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. b నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని.. జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులకు ఫోన్ చేసి నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు.

ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఊపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడ పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని చెప్పారు. కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని, వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రభుత్వం అండదండగా ఉంటుందని వెల్లడించారు..

## అయోధ్య ఆలయ ప్రధాన పూజారి కన్నుమూత

వారణాసి జూన్ 22 : అయోధ్య రామాలయంలో బాలరాముడికి ప్రాణ ప్రతిష్ట చేసిన ప్రధాన పూజారి ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ ఇవాళ తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 86 ఏళ్లు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యంగా సరిగా లేదని కుటుంబసభ్యులు వెల్లడించారు. వారణాసిలోని గాంగా నది తీరంలో ఉన్న మణికర్ణిక ఘాట్‌లో ఆయన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది జనవరి 22వ తేదీన అయోధ్యలో రామ్‌లల్లాను ప్రతిష్టించిన విషయం తెలిసిందే. ఆ రోజున నిర్వహించిన పూజలకు ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ నాయకత్వం వహించారు. వారణాసిలో ఉన్న పండితుల్లో లక్ష్మీకాంత్ దీక్షిత్‌ను అగ్రగణ్యులుగా భావిస్తారు. వీరి స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. కానీ వారి కుటుంబసభ్యులు ఎన్నో తరాలుగా వారణాసిలోనే నివసిస్తున్నారు. ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ మృతి పట్ల యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. తన ఎక్స్ పోస్టులో ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ కాశీకి చెందిన గొప్ప పండితుడు అని, శ్రీరామ జన్మభూమి ప్రాణ ప్రతిష్టలో ఆయన పాల్గొన్నారని, ఆయన మనల్ని వదిలివెళ్లడం.. ఆధ్యాత్మిక, సాహితీ ప్రపంచానికి తీరని లోటు అవుతుందని సీఎం యోగి పేర్కొన్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవల్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సీఎం యోగి తన ఎక్స్ పోస్టులో వెల్లడించారు. రాముడి పాదాల వద్ద ఆయనకు చోటు ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన భక్తులకు, ఫాలోవర్లకు శక్తిని ఇవ్వాలన్ని సీఎం వేడుకున్నారు.




## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్ :
హైదరాబాద్ కాచిగూడలోని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద విద్యార్థి సంఘాలు ఈరోజు ఉదయం ఆందోళన చేపట్టాయి. నీట్ పరీక్షను రద్దు చేయా లనే డిమాండ్‌తో పలు సంఘాల నేతలు ఆయన ఇంటిని ముట్టడించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ క్రమంలో ఆయనతో పాటు విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని నల్లకుంట పోలీసు స్టేషన్‌కు తరలించారు...

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

**- క్యాబినెట్ రైతు రుణమాఫీ పై నిర్ణయం తీసుకోవడం హర్షనీయం.**
**- సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని తెలిపారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో.. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.వారి మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ఇవ్వడానికి సిద్ధమైంది అని అన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ హామీని నెరవేర్చామన్నారు. రైతు రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని తెలిపారు. రైతు సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వం తమదని చెప్పుకొచ్చారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కేవలం రూ.28 వేల కోట్లు అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే తాము రుణమాఫీ చేశామన్నారు. పారదర్శకంగా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందజేస్తామని హామీ ఇస్తున్నా%శీ% అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గార్లపాటి శ్రీనివాసులు, మాధవరెడ్డి ,అంతటి మల్లేష్ కాశన్న యాదవ్ ,రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**- కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,22 : జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోరుట్ల యంగ్ మెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సింగరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నర్సింగరావును పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు విలేఖరులతో మాట్లాడుతూ పాఠశాలలో బోరు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఫోన్ లో సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల యంగ్ మెన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శికారి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్ గౌడ్, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడేపు మధు, మచ్చ కవిత, ఎంబేరి సత్యనారాయణ, గడ్డం వెంకటేష్, రాజశేఖర్, పాఠశాల హెచ్ఎంఎం భూమయ్య, ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాస్, సిహెచ్ కృష్ణరాజన్, సిహెచ్ మోహన్ ప్రసాద్, యూసుఫ్ అలీ, సైఫాదిన్, కృష్ణమోహన్, జమున, కిషన్, రమేష్, భానుమూర్తి, శోభారాణి, జయలక్ష్మి, మూర్తి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## లచ్చపేట మోడల్ స్కూల్ లో 6 నుండి 10వ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలు




దుబ్బాక:జూన్22,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట ఆదర్శ పాఠశాల లో 7 నుండి 10 వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు ఖాళీలను బట్టి ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుప్రియ తెలియజేశారు.మరియు 6 వ తరగతి కి సంబంధించి వెయిటింగ్ లిస్ట్-1వివరాలు పాఠశాల ఆవరణలోని నోటీస్ బోర్డ్ పై మరియు దుబ్బాక ఎంఆర్ సి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఎంపికైన విద్యార్థులు సరైన ధ్రువపత్రాలను సమర్పించి ప్రవేశాలు పొందగలరని తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ఎంపిసి, బిఐపిసి, సీఈసీ మరియు ఎంఈసి గ్రూప్ లలో ప్రవేశం పొందు విద్యార్థులు కళాశాలకు వచ్చి ప్రవేశం పొందగలరని తెలియజేశారు.

## మొలచింతల పల్లి ఆదివాసీ బాధిత మహిళను పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.

**- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.**
**- రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి జూపల్లి.**
**- వారి పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందని భరోసానిచ్చిన మంత్రి.**
**- ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు.**
**- నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం: మంత్రి జూపల్లి.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను శనివారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఇటువంటి ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెంచు మహిళపై జరిగిన దాష్టీకాన్ని హేయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు. నలుగురు వ్యక్తులు బాధిత మహిళలపై పాశవికంగా దాడి చేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని.. జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులకు ఫోన్ చేసి... నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని చెప్పారు. కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని, వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రభుత్వం అండదండగా ఉంటుందని వెల్లడించారు.

## నీట్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి.

**- బాధ్యులను కఠినంగా శిక్షించాలి.**
**- పేపర్ లీకేజ్ పై ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.**
**- విద్యార్థి సంఘాల నేతల డిమాండ్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మహేష్, ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని, ఆయన అన్నారు.దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే తోలు బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో డివైఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్, సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మధు, ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షుడు లడ్డు యాదవ్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు నరేష్ రవి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు నవీన్, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపై కన్నేసిన సొంత అన్న



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: కామారెడ్డి బతుకమ్మ కుంట కు చెందిన షాదుల్ అనే వ్యక్తి చెల్లెలు అయినా రఫీయా బేగం ఇంటిపై కన్నెసి సొంత చెల్లెలు అనే లెక్కచేయకుండా చితకబాది పిల్లల్ని చంపుతా లేదా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఇష్టం వచ్చినట్టు కొట్టాడు బాధితురాలు కామారెడ్డి పట్టణ పోలీసులను ఆశ్రయించగా ఫిర్యాదు మేరకు అనంతరం బాధితురాల్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించడం జరిగింది

## రాజీవ్ పార్క్ ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: కామారెడ్డి పటంలోని సిరిసిల్ల రోడ్లో గల ఉన్న రాజీవ్ పార్క్ ని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, పార్క్ నిర్మాణం ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు పార్కులో వచ్చే పర్యాటకులకు పట్టణవాసులకు ఆహ్లాదకరంగా మంచి వాతావరణన్ని కలిపియాలని కోరారు ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, మరియు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బర్నూర్,లింగాల, వంగూరు, మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పెళ్లి చేసుకున్న ఆడపడుచుకు లక్ష రూపాయలు చెక్కతో పాటు తులం బంగారు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి పాల్గొన్నారు.



## నీటి సమస్యను తీర్చిన 15 వార్డ్ కౌన్సిలర్ వనితా రామ్మోహన్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: కామారెడ్డి పట్టణ 15 వార్డులో నీటి సమస్య తో బాధపడుతున్న కాలనీవాసులు వనిత రామ్ మోహన్ దృష్టికి తీసుకు వెళ్ళగా...

వెంటనే స్పందించిన కౌన్సిలర్ వనితా రామ్మోహన్ వాటర్ ట్యాంక్ ని వెంటనే రప్పించి కాలనీవాసులకు ఇంటింటికి నీళ్ల పంపించడం జరిగింది కాలనీవాసులతో మాట్లాడుతూ... కాలనీలో ఇలాంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తేవాలని వనిత రామ్మోహన్ కోరారు



## నాలాలు క్లీన్ చేసిన ఓఆర్ఆర్ సిబ్బంది

**– హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు**






(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 22 : రంగారెడ్డి జిల్లా.. హయత్ నగర్ మండల పరిధి తారమసిపేట లోని ఓ ఆర్ ఆర్ పక్కన ఉన్నటువంటి నాళాలను ఎక్స్ వెటర్ సహాయంతో క్లీన్ చేసిన ఓఆర్ఆర్ సిబ్బంది. నాళాలు క్లీన్ చేసినందుకు తారమసిపేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఓ ఆర్ ఆర్ చుట్టూ ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటిని పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధీర్ కుమార్, రమేష్ బాబు, కిషోర్ కుమార్, సీనియర్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**– రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి: జూన్ 22: ప్రజా ప్రభుత్వ పాలనలో సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని,ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని, అందులో భాగంగా రైతులకి ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని, సిఎం నిర్ణయానికి సంతోషం వ్యక్తం చేస్తూ వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా క కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ రైతులకి కాంగ్రెస్ పాలనలో మంచిరోజులు వస్తాయని, రైతులకి ఏక కాలంలో రుణమాఫీ చేయడం చాలా సంతోషకరం అని, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న గౌడ్, రేకుల ప్రభాకర్, మైసూర్ల యాదగిరి, చిలుగూరి సత్తిరెడ్డి, చిట్యాల స్వామి, బత్తిని పాండు గౌడ్ ,నారగోని ప్రమోద్, బత్తిని వరుణ్ కుమార్, జంగారెడ్డి దేగల అంజయ్య కాటన్ గణేష్ సామల సాయికుమార్ మరియు రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పున్నమి సందర్భంగా ప్రముఖులు ఆధ్వర్యాన వేడుకలు





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 22: దోమ మండల్ గుండాల గ్రామంలో శ్రీ వీరాంజనేయ టెంపుల్ దగ్గర ఈ ఉత్సవాలు పాల్గొన్న గ్రామ ప్రజలు గత ఈసారి చర్లకుంటల నుండి రైతన్నల ఇంటింట పండుగ వాతావరణాలు జరగాలంటూ ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి తదితరులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరయయి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.


# మహిళ శక్తి కార్యక్రమాలపై అవగాహన సదస్సు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,22 : జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఐకేపీ ఏపీఎంలు, సీసీలతో సమీక్ష సమావేశం, మహిళా శక్తి కార్యక్రమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ%శీ% మహిళ సంఘాల అభ్యున్నతికి, వారి ఆర్థిక పురోగతి కోసం మహిళా శక్తి అనే కార్యక్రమం ద్వారా మహిళల యొక్క నైపుణ్యాలను వెలికి తీసి, తద్వారా ఆహార శుద్ధి కేంద్రాలు, క్యాంటీన్లను నెలకొల్పేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందుకోసం ఐకేపీ సిబ్బంది పూర్తి స్థాయిలో మహిళ సంఘాలను గుర్తించి శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చూసి యూనిట్లు ఏర్పాటు చేయించాలని, ఇందుకోసం మహిళలకు బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలు ఇప్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే మహిళలకు మైక్రో ఎంటర్ ప్రయిజెస్, మహిళ శక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు, పాడి పశువుల కొనుగోలు, పెరటి కోళ్ల పెంపకం, పాల కేంద్రాల ఏర్పాటు, మీ సేవా కేంద్రాల ఏర్పాటు, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్, వ్యవసాయ ఉపకరణాల అద్దె కేంద్రాలు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. జిల్లా ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి రుణాలు, కొత్త సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా డిపియంలు విజయలక్ష్మి, మల్లేశం, మనిక్ రెడ్డి, వెంకటేష్, వనజ, ఎపియంలు, సి.సిలు తదితరులు ఉన్నారు.

# బాలాజీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స.

**– ఏడున్నర కేజీల కంతి తొలగింపు.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: అరుదైన శస్త్ర చికిత్స చేసి డాక్టర్ .హేమరాజ్ సింగ్ నేతృత్వంలో ఏడున్నర కేజీల కంతిని తొలగించారు.

మెదక్ జిల్లా రామయంపేట పట్టణానికి చెందిన పుట్టి యశోద అనే మహిళ గత ఆరు నెలల నుండి కడుపులో కంతితో బాధపడుతుంది. స్థానిక బాలాజీ హాస్పిటల్ లో సర్జన్ డాక్టర్ .హేమరాజ్ సింగ్, అనస్తీషియన్ డాక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో శనివారం శస్త్ర చికిత్స నిర్వహించి ఏడున్నర కేజీల కంతిని తొలగించారు. తొలగించిన కంతిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు పంపించారు. ఆపరేషన్ సక్సెస్ అవ్వడం పట్ల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రామరాజు, యశోద భర్త స్వామిలు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టితో కృషి చేయాలి

**– ఎంపీ డాక్టర్ మల్లు రవి**






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, శనివారం సాయంత్రం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ను కలవడానికి విచ్చేయగా జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, పార్లమెంట్ సభ్యులకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని వివిధ సమస్యల పై కలెక్టర్ తో, నీటిపారుదల వైద్య ఆరోగ్య, విద్య, పౌరసరఫరాలు, విద్యుత్ శాఖల అధికారులతో వారు సమీక్షించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ, వైద్య రంగానికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని , జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కావలసిన వసతుల ఏర్పాట్ల రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బడ్జెట్, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించి, ఏర్పాటు చేస్తామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 340 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరితగతిన ఖాళీల నియామకాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై నీటిపారుదల అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలో కల్వకుర్తి డిండి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న ఏఏ ప్రాజెక్టుల్లో ఎంతవరకు పని జరిగిందని, అందుకు పూర్తి చేసేందుకు కావలసిన బడ్జెట్ తదితర అంశాల వారిగా నివేదికలు తయారు చేయాలని, జిల్లాలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లా ప్రజలకు త్రాగునీరు, ప్రతి ఎకరానికి సాగు నీటిని ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా ప్రధానంగా జిల్లాలో ప్రాజెక్టు అంశంపై పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని నీటిపారుదల శాఖల ఆదేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఎంత మంది తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు ప్రభుత్వ సబ్సిడీతో సిలిండర్ అందుతుందని, డీఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎన్ని కుటుంబాలకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సిలిండర్లు అందాల్సి ఉందని, అందుకు పూర్తి నివేదికలను రూపొందించాలనిసూచించారుజిల్లాలో ఇప్పటివరకు ఎన్ని గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, ఇంకా జిల్లాలో లబ్ధిదారులైన ఎన్ని గృహాలకు 200 యూనిట్లు అందించాల్సి ఉందని విద్యుత్ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని శాఖల అభివృద్ధి నివేదికలపై అధికారులతో త్వరలో పూర్తిస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, అందుకు అనుగుణంగా శాఖల వారీగా సమగ్రస్థాయిలో నివేదికలను రూపొందించి, జిల్లా స్థాయిలో నిర్వహించే సమీక్షకు హాజరు కావాలని వారు కోరారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 22: క్రీడా పాఠశాలలలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు ఈనెల 24, 25 తేదీలలో మండలంలో నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన అధ్యక్షతన చిగురుమామిడి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 24,25 తేదీలలో ఉదయం 9:30 నుండి మండల కేంద్రంలోని చిగురుమామిడి ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనుటకు 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు తేదీ: 1.9. 2015 నుండి 31.8.2016 మధ్య జన్మించిన వారు అర్హులని ఎంఈఓ తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు ఏడు రకాల శారీరక సామర్థ్య పరీక్షలు ఎత్తు, బరువు ఇతరాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిభ చాటే విద్యార్థినీ, విద్యార్థులను ఈనెల 27 నుండి 30 వరకు కరీంనగర్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పిడి కనకం, సమ్మయ్య,పీడీలు సూర్యప్రకాష్, జ్యోతి, కల్పన, రజిత పాల్గొన్నారు.

## జగిత్యాల డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణ్ కుమార్

**– మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన డీపీఆర్ఓ**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,22 : జగిత్యాల జిల్లా డిపిఆర్ఓగా విధులు నిర్వహించిన భీమ్ కుమార్ ఇటీవల బదిలీ కావడంతో ఆస్థానంలో కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న జి.లక్ష్మణ్ కుమార్ కు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఉత్తర్వులను జారీ చేయగా, శనివారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బీ.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఇన్చార్జి డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అధికారిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా మిత్రులకు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు..రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అధికారిక సమాచారాన్ని పాత్రికేయులకు చేరవేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ పని తీరును మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఇది రైతన్న కోసం...రేవంతన్న సాహసం:చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్

**– రైతులకు ఒకేసారి 2లక్షల రూపాయలు రుణమాఫీ**



తెలంగాణ కెరటం న్యూస్, చేగుంట మండల ప్రతినిధి, జూన్ 22 2024: 31 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ సర్కార్ కేటాయించి రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతులు వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండగ అని గర్విస్తున్నట్లు చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రి కొండా సురేఖ, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరకు శ్రీనివాస్ రెడ్డిలకు దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట మండల రైతుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ తెలిపారు.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ ని సందర్శించిన డిసిపి రాజమహేంద్ర నాయక్



తెలంగాణ కెరటం / ప్రతినిధి: పాలకుర్తి పోలీస్ స్టేషన్ ని జనగామ (వెస్ట్ జోన్) కి కొత్తగా వచ్చిన డిసిపి రాజమహేంద్ర నాయక్ పాలకుర్తి పోలీస్ స్టేషన్ ని సందర్శించి అనంతరం స్టేషన్లో నీ రికార్డులు పరిశీలించి మెన్ బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం పాలకుర్తి పట్టణ రాజీవ్ చౌరస్తా లో పర్యటించి ట్రాఫిక్ నిబంధనలు గురించి పలు సూచనలు చేసారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు . ఇట్టి కార్యక్రమంలో వర్ధన్నపేట ఎసిపి అంబటి నర్సయ్య , పాలకుర్తి ఎస్ఐ ప్రసన్న కుమార్ , ఎస్ఐ లింగారెడ్డి మరియు పాలకుర్తి పి ఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్సీని వెంటనే చెల్లించాలి.

**– రోడ్డు రవాణా అధికారి శ్రీనివాసరావు సూచించారు.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్సీని చెల్లించాలని మెదక్ రోడ్డు రవాణా అధికారి శ్రీనివాసరావు సూచించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట శివారులో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. టాక్సీ పెండింగ్ ఉన్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని వారికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఆయన అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మండల, గ్రామ,కాంగ్రెస్ నాయకులు

### – మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 22 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లో గల మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం రోజున మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సీ.ఎం. రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మండల, గ్రామ, కాంగ్రెస్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వకాంగ్రెస్ సీ.ఎం. రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం రోజు క్యాబినెట్ మంత్రులతో సమావేశం నిర్వహించి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ పై ఆమోదం తెలపడం కాకుండా అమలు చేశారని మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న సందర్భంగా ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ అధినేత్రిసోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోను కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రెండు లక్షల రూపాయల రైతుల రుణమాఫీని అమలు చేస్తామని ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ఘనత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీ.ఎం. రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు కుటుంబాలకు ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్లకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మూడు నెలల పాటు పార్లమెంటు ఎన్నికలు రావడం, ఎన్నికల కోడ్ ఉండడంతో ప్రభుత్వం మిగతా హామీలను అమలు చేయలేక పోయిందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నారని, అందుకు నిదర్శనం ఏ ,రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి, ఏ. ప్రభుత్వం, రెండు లక్షల రుణమాఫీ చేసిన దాఖలు లేవని, తెలంగాణ సీ.ఎం .రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రులతో, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రెండు లక్షల రుణమాఫీ రైతులకు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కిందన్నారు. అంతేగాకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా, రైతు బీమా సైతం త్వరితగతిన ప్రతి రైతుకు అందిస్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల నేతలకు, నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం పైవిమర్శలు చేయకుండ తావివ్వకుండా ప్రజా పాలన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం



కొనసాగిస్తుందన్నారు., తెలంగాణరైతుల, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను కాకుండా మరిన్ని పథకాలను అమలు చేయనున్నారని వారు పేర్కొన్నారు. ముందుగా రుణమాఫీ అమలు చేయడం పట్ల మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. జై సీ.ఎం .రేవంత్ రెడ్డి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ పాలాభిషేక కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, మాజీ ఎంపీపీ గిర్మాజీ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, తాజా మాజీ సర్పంచులు దోన్ పాల్ పర్స దేవన్న, నందం గౌడ్, సుంకేట్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు మోర్తాడ్ పద్మశాలి రమేష్, అజారుద్దీన్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్, కిసాన్ కేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బూత్ పురం బద్దం వాడ మహిపాల్, మోర్తాడ్ ఉప సర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై .శ్రీ. ఎలాల శ్రీనివాస్, మాజీ గ్రామ వి కమిటీ అధ్యక్షులు ప్రభు దాస్, తక్కూరి కిషన్ మంజుల, సీనియర్ మైనార్టీ నాయకులు ఎం.డి. నశీర్, ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అర్షద్, ఎండి నవీద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, సుదీర్, పాలెం కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్, బ్రహ్మయ్య, కుంట కిషన్, మునీర్, వివిధ మా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నాయకుల

### – ప్రోత్సాహంతో “అక్రమ ఇసుక రవాణా” కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు





తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 22 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణా పెద్దవాగు ప్రాంతాలలో గల గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా తరలించడమే కాకుండ, ఒర్రెల నుండి సైతం అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని మోర్తాడ్ మండల బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా శనివారం మోర్తాడ్ మండల తహసిల్దార్ సత్యనారాయణకు, మోర్తాడ్ మండల ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడపకముందే బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ నాయకుల ప్రోద్బలంతో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొందరు విచ్చలవిడిగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అక్రమ ఇసుక రవాణా, అక్రమం మట్టి కొనసాగిస్తూ సహజ వనరుల దోపిడీ కి పాల్పడుతున్నారని ఆయన ఒకపక్క దేశవ్యాప్తంగా వర్షాలు లేక అతి భారీ నదులు, ప్రాజెక్టులు, ఎండిపోయి నీటి కొరత ఏర్పడుతుందని మేధావి వర్గం కేంద్ర ప్రభుత్వానికి సైతం నివేదిక బాల్కొండ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, వాగులు సైతం ఎండిపోయి వ్యవసాయ బోర్లు ఎత్తిపోతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని తమ కాంగ్రెస్ నాయకులు, అనుచరులు అక్రమ ఇసుక రవాణా, మొరం, మట్టి, తరలించకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకై మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, మట్టి, తరలించకుండా అధికారులకు వినతి పత్రాలు అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో తాము బి. ఆర్. ఎస్ .పార్టీ మండల నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కలిసి స్థానిక మోర్తాడ్ మండల తహసిల్దార్ కు, స్థానిక మోర్తాడ్ మండల ఎస్సై కి జి.అనిల్ కుమార్ రెడ్డికి, వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ రవాణాలను నియంత్రించాలని కల్లెడ ఏలియా అధికారులకు విన్నవించారు. అంతేకాకుండా కొందరు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్చార్జి కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, మట్టి, తరలించకుండా నివారించాలని మండల బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా హెచ్చరించారు. ఒకవేళ అక్రమ రవాణాలు నియంత్రించకపోతే, పార్టీ ఆదేశాల మేరకు, రైతుల, ప్రజల ఆకాంక్ష మేరకు తాగునీరు, సాగునీరు, ఎద్దడి ఏర్పడకుండా ఉద్యమాలను కొనసాగిస్తామని మండల బి.ఆర్.ఎస్. అధ్యక్షులు కల్లెడ ఏలియా అన్నారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో మోర్తాడ్ మండల ఎం.పీ.పీ. శివ లింగు శ్రీనివాస్ ,జడ్పిటిసి బద్దం రవి, మోర్తాడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోగా ధరణి ఆనంద్, మండల వైస్ ఎంపీపీ తోగేటి శ్రీనివాస్, దొనకల్ ఎంపిటిసి అశోక్, మాజీ సర్పంచ్ దడివే నవీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇంతియాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలాల ఏనుగు రాజేశ్వర్, నాయకులు సి. హెచ్. గంగాధర్ ,బి.ఆర్.ఎస్. నాయకులు గంధం మైపాల్, కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాపాయి పవన్, కె,చిన్న రాజేశ్వర్, యూసుఫ్, మాజీ సర్పంచులు సుంకేట సుభాష్, నాయకులు దేవదాస్, సాయిరాం, చిన్నారెడ్డి, సి. హెచ్. గంగాధర్, మురళి, రోహిత్, సంజయ్, ఉదయ్, రాజు, మహేందర్ పలువురు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై రైతుల హర్షం

### – సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి పొన్నంలకు పాలాభిషేకం

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 22: సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడంతో మండలంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్న ప్రభాకర్ లకు రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గీకురు రవీందర్, మండలాధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట తప్పకుండా.. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదం తెలిపాడని... ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పట్ల మండల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆగస్టు 15 లోపు వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీని ప్రకటించిన సందర్భంగా చిగురుమామిడి రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కులకు మండల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరెడ్డి సత్యనారాయణ,జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి భారతీదేవి, నాయకులు శాబొద్దిన్, మహిపాల్ రెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, నరేందర్ సింగ్, కక్కర్ల రవీందర్, గందే రాజయ్య, కానవేణి శివ కుమార్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు పిర్యాదుదారులతో ఓపికతో మాట్లాడాలి. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 22: వికారాబాద్ జిల్లా ఎస్పీ . నారాయణ రెడ్డి, ఐపీస్ జిల్లా పోలీస్ అధికారులతో పరిచయ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించి, వారితో ఓపికతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలనీ, పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సీసీటీవీ లను ఏర్పాటు కు కృషి చేయాలనీ, జిల్లాలోని ముఖ్యమైన కూడలాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేసుకోవాలని, రోడ్డు ఆక్సిడెంట్ లను, సైబర్ నేరాలను, ఆత్మహత్య కేసులను తగ్గించుటకు పోలీస్ అధికారులు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనీ,జిల్లాలో నమోదు అయినా కేసులలో కచ్చితంగా నిందితులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు కేసులు ఇన్వెస్టిగేషన్ చేయాలనీ, పిర్యాదులు అందిన వెంటనే పోలిస్ అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేసి, అండగా ఉండాలని ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ . రవీందర్ రెడ్డి , వికారాబాద్ డీస్పీ శ్రీనివాస్ రెడ్డి , తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డి , పరిగి డీస్పీ కరుణసాగర్ రెడ్డి , జిల్లా వర్టికల్ ఇంచార్జ్ డీస్పీ జానయ్య , ఆర్ డీస్పీ వీరేష్ , ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐ లు, ఎస్సై లు, లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్టీసీ బస్ సౌకర్యం పట్ల మంత్రికి ధన్యవాదాలు

### – జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.





తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 22: చిగురుమామిడి మండలంలోని లంబాడి పల్లె గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీస్ ను శనివారం రోజు ప్రారంభించారు. ఈరోజు సందర్బంగా స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ లంబాడిపల్లె గ్రామం నుండి ముల్కనూర్ మోడల్ స్కూల్ కు దాదాపు 25 మంది విద్యార్థులు వెళుతుంటారని, చిగురుమామిడి బస్టాండ్ నుండి దాదాపు 2 కీ. మీ నడిచి వెళ్లడం ఇబ్బందిగా ఉండేదన్నారు. కుక్కలు మరియు కోతుల బెడదా ఉండేదన్నారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పట్ల సానుకూలంగా స్పందించి ఆర్టీసీ అధికారులకు చెప్పగానే అధికారులు యుద్ధ ప్రాతిపదికన రెండు రోజుల్లో బస్ సౌకర్యం కల్పించారన్నారు. చిగురుమామిడి మండలములోని పలు గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తామని, గతములో నడిపిన బస్సులను పునరుద్ధరిస్తామని ఆర్టీసీ అధికారులు హామీ ఇచ్చారన్నారు. పిల్లల సమస్య పట్ల సానుకూలంగా స్పందించి బస్ సౌకర్యం కల్పించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మరియు ఆర్టీసీ అధికారులకుకాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్, చిటుమల్ల శ్రీనివాస్, గ్రామం శాఖ అధ్యక్షులు సందేవేణి సంపత్, పూదరి వేణు, పోటు మల్లారెడ్డి, బెజ్జంకి అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం -ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



తెలంగాణ కెరటం, జూన్ 22, మందమర్రి: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు రుణమాఫీ అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలల్లో రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా పనిచేస్తుందని సోనియా గాంధీ ఇచ్చిన మాట కట్టుబడి తెలంగాణ ఇచ్చిన గొప్ప నాయకురాలు అలాగే రాహుల్ గాంధీ ఏదైతే వరంగల్ లో రైతు డిక్లరేషన్ అమలు చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందిని ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పుల్లూరి లక్ష్మణ్, మంకు రమేష్,గడ్డం రజిని, నెరువట్ల శ్రీనివాస్, కనకంరాజు, ఎండి నయీమ్,మహంత్ అర్జున్, వడ్లూరి సునీల్, కుమార్, బూడిద శంకర్, నర్సోజి, సంజు,అందుగుల లక్ష్మణ్, ఇసాక్, జావిద్ ఖాన్, కవిత, మహేశ్వరి, అంజి, రాజేష్, ఆకుదారి శ్రీనివాస్, వీరన్న శ్రీనివాస్, సునర్కర్ రాంబాబు, మూడారపు శేఖర్, సాగర్, రాజేష్, సాయి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ట్యాంక్‌లోని నీరు తాగి.. 20 మంది విద్యార్థులకు అస్వస్థత

లతేహర్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. స్కూల్ ట్యాంక్‌లోని నీరు తాగి 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దురులోని అప్‌గ్రేడ్ అయిన ప్రైమరీ స్కూల్‌లో శనివారం ఈ ఘటన జరిగింది. మధ్యాహ్నం భోజనానంతరం విద్యార్థులు అక్కడి ట్యాంక్‌లోని నీరు తాగి వాంతులు చేసుకున్నారు. దీంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.

## రైతులకు ఒకేదపాలు 2 లక్షల రుణమాఫీ చేయడానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.

### – రామాయంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశం.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: 31 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించి రైతులకు ఒకేదపాలు రెండు లక్షల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశం శనివారం తెలిపారు. దీంతో రైతులు వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండగ అని గర్విస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లకు మెదక్ నియోజకవర్గం లోని రైతుల పక్షాన వర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## దేవునిపల్లి డివైడర్ సెంటర్ లైటింగ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: కామారెడ్డి పట్టణంలోని 12 వార్డ్ గల ఉన్న డివైడర్ సెంటర్ లైటింగ్ను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, లైటింగ్ ఎప్పటికప్పుడు వచ్చే విధంగా మరియు మీటర్ యొక్క సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఊర్తుండా వనిత రవి, కాసర్ల గోదావరి స్వామి, మరియు మున్సిపల్ కమిషనర్ సుజాత, మరియు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కారుణ్య నియామక పత్రాలు అందజేత



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూన్ 22: మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లు 24 మందికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ మాట్లాడుతు మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1830 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం.రాజేశ్వర్ రెడ్డి,ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ పైడిశ్వర్,డివైపిఎం మైత్రేయ బంధు,డి.వై.పి.ఎం సత్య బోస్, రాజ లింగు ఒ.ఎస్ పాల్గొన్నారు.

## తైబజార్ వేలంపాట

### – జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్

జవహర్ నగర్, జూన్ 22 (తెలంగాణ కెరటం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అదేశం మేరకు తై బజార్ వేలం పాట 26 జూన్, బుదవారం రోజున మున్సిపల్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహించబడునని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఇట్టి తై బజార్ వేలం పాట కు ఆసక్తి కలవారు పాల్గొన వలసిందిగా కోరనైనది.

## పలు ఆలయాల అభివృద్ధి పనులు, దుబ్బాక మున్సిపల్ పెండింగ్ నిధుల గురించి మంత్రి కొండా సురేఖతో చర్చించిన

### – దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక:జూన్22,(తెలంగాణ కెరటం): హైదరాబాద్ తెలంగాణ సెక్రటేరియట్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖని శనివారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కలిసి దుబ్బాక నియోజకవర్గం పలు ఆలయాల అభివృద్ధి పనులు మరియు, దుబ్బాక మున్సిపల్ పెండింగ్ నిధుల గురించి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై మంత్రి కొండా సురేఖ తో చర్చించడం జరిగిందన్నారు. ఆయన వెంట దౌల్తాబాద్ మాజీ ఎంపీటీసీ గొడుగుపల్లి స్వామి, టిపిసిసి స్టేట్ సోషల్ మీడియా సెక్రటరీ గణేష్ పంచమి, దొమ్మట గ్రామ అధ్యక్షుడు స్వామి, మైనార్టీ నాయకులు అభిద్ తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 22: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో చాట్లపల్లి మల్లేశం (58) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజు సాయంత్రం మరణించాడు. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి లు కలసి బాధిత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,ల చేతుల మీదుగా అందజేశారు. అలాగే మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్ 1000 రూపాయలు,మాజీ ఉప సర్పంచ్ 1000 రూపాయలు అందజేశారు. వారితో పాటు చేబర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేశం,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య,నాయకులు జయరాం,చాట్ల పల్లి బాల్ నర్సయ్య,చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సుందరగిరి వారసంతను 3లక్షల 3వేలకు కైవసం చేసుకున్న హుస్నాబాద్ వాసి..

### – పోటా పోటీగా వేలంలో పాల్గొన్న 13మంది..
### – అమౌంట్ కట్టి రసీదు పొందిన ఐలేని కిషన్ రెడ్డి

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 22: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ వారసంత వేలంపాటను 3లక్షల 3వేలకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన ఐలేని కిషన్ రెడ్డి శనివారం కైవసం చేసుకున్నారు. సుందరగిరి గ్రామంలో ప్రతి శుక్రవారం జరిగే,మేకల వారసంతా టెండర్ ను సుందరగిరి స్పెషల్ ఆఫీసర్,మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలంపాట నిర్వహించాగా వేలం పాటలో 13మంది పోటాపోటీగా పాల్గొన్నారు. ఐలేని కిషన్ రెడ్డి టెండర్ దక్కించుకోగా వారికీ రసీదును అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే టెండర్ ను రద్దు చేస్తామని,నిబంధనలకు లోబడి వారసంతను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. వారసంత వద్ద చుట్టూ ఫెన్సింగ్, లైటింగ్ సిస్టంతోపాటు మొరం పోయించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పశువులకు అత్యవసరంగా త్రాగునీటిని ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఐలేని కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జరిగే వారసంతలో కొనుగోలుదారులు,విక్రయదారులు సహకరించాలని కోరారు. ఒక పశువుకు వంద రూపాయలు





చిట్టి ఉంటుందని, కొనుగోలుదారులు గుర్తించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్,ఎంపీఓ శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు మెడబోయిన తిరుపతి,కార్యదర్శి న్యాలం శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గందె సంపత్, ఎనగందుల లక్ష్మణ్,వంతడుపుల దిలీప్,మాజీ ఎంపిటిసి కాశవేణి నరసయ్య,కాయిత బాల్ రెడ్డి,బండి శ్రీనివాస్, దొంతర వేణి రమేష్,ఆకుల మల్లికార్జున్, పెసరి శ్రీనివాస్, ఎనగందుల అజయ్, గందే సంజీవ్, గందె రాజయ్య,తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో వారసంత దినదిన అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### – దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక:జూన్22,(తెలంగాణ కెరటం): దుబ్బాక నియోజకవర్గంలో శనివారం రోజున ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించి విలేకరులతో మాట్లాడుతూ,కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు దరఖాస్తులు చేసి ఏడాది గడుస్తున్నా చెక్కులు రావడం లేదని లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిశాక 37 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు రావడం జరిగిందని. ఈనెల 27 వరకు చివరి తేదీ ఉందని తొగుట తహశీల్దార్ శ్రీకాంత్ స్థానిక ఎమ్మెల్యేగా తమ దృష్టికి తీసుకురాగా, శనివారం నాడు పంపిణీ చేద్దామని సమయం ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు కూడా శనివారం చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ కార్యాలయం నుండి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. తెల్లరితే కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మంత్రివర్యుల ఆదేశం లేకుండా చెక్కుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు నిర్వహించవద్దని అధికారులకు ఆదేశాలు పంపడంతో కార్యక్రమంను అధికారులు రద్దు చేసారన్నారు. చెక్కుల పంపిణీ తో పాటు ఎల్లారెడ్డిపేట, ఘనపూర్ లలో ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా రద్దు చేసారన్నారు. ఈనెల 27 వరకే చెక్కులకు సమయం ఉండటంతో, కార్యక్రమం రద్దు కావడంతో లబ్ధిదారులు అందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భాగస్వామ్యం లేకుండా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. పదేళ్ల తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చింది ఎంతసేపు ప్రతిపక్ష నాయకుల పైన కక్ష సాధింపులు బెదిరింపులు హత్యలు చేయడం తలలు పగలగొట్టడం చేతులు కాళ్లు విరగొట్టడం లాంటి హత్య రాజకీయాలు చేయడానికి కాదన్నారు. ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడానికి ప్రజలకు అవసరమయ్యేటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రజా సంక్షేమం కోసం కావాల్సిన అభివృద్ధి పనులను చేయడానికి పదేళ్ల తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం ప్రజల బాగోగుల మీద రివ్యూలు పెడుతూ ఏ కుంటలో ఎన్ని నీళ్లు ఉన్నాయి, ఏ వాగు ద్వారా పంట పొలాలకు నీళ్లు అందుతాయి, ఏ రిజర్వాయర్ ద్వారా ప్రజలకు మంచి జరుగుతుంది, ప్రజలని ఆరోగ్యంగా ఎలా ఉంచాలి, పల్లెటూర్లనీ సస్యశ్యామలంగా ఎలా మార్చాలి, ప్రజలకు మంచి త్రాగునీటిని ఎలా అందించాలి, రైతులకు 24 గంటల కరెంటునీ ఎలా ఇవ్వాలి, రైతులకు విత్తనాలు నాణ్యమైనవి వస్తున్నాయా, ఎరువులు వస్తున్నాయా, రైతన్నలకు నీళ్లు అందుతున్నాయా, పంటలు బాగా పండుతున్నాయ, రైతన్న లబ్దిపొందుతున్నాడా, ఇట్లాంటి, ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించాలో వీటి పైన దృష్టి సారించి రైతు ప్రభుత్వంగా, ప్రజా ప్రభుత్వంగా బిఆర్ఎన్ పార్టీ ముందుకెలిందన్నారు. ఎంతసేపు కక్ష సాధింపు చర్యలతో ప్రతిపక్ష నాయకులను ఎలా ఇబ్బంది పెట్టాలని చండాలమైన ఆలోచన విధానంతో ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అధికార దుర్వినియోగ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధూమ పోలీస్ స్టేషన్లో లంచాలకు దోమ పొలిటిషన్ ఎస్సై కానిస్టేబుల్ సహా డబ్బులతోనే వివరాలు నడిపిస్తున్న ఎస్ఐ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి జూన్ 22: న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన గిరిజన యువకుడ్ని కొట్టిన దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్ ఇద్దరు కానిస్టేబుల్లా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి,లంబాడి హక్కుల పోరాట సమితి,భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత్లావత్ గోవింద్ నాయక్,దోమ మండలం దిర్సంపల్లి తాండకు చెందిన పాత్లావత్ సంతోష్ 15/06/2024 నా దోమ పోలీస్ స్టేషన్ కు వెళ్లి 12తారీకు నా ఇచ్చిన దరఖాస్తు పై అడుగగా మాకే ఎదురుగా మాట్లాడుతావా అని అనుచిత పదజాలంతో తిట్టి ఎస్సై మరీ ఇద్దరు కానిస్టేబుల్ కలిసి బెల్టుతో,ఘోరంగా కొట్టడం జరిగింది సార్ నాకు కళ్ళు ఆపరేషన్ అయింది కొట్టకండి సార్ అని బ్రతిమిలాడిన కూడా వినకుండా 80 వేల ఫోను పగలగొట్టారు కావున పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్న పై ఆఫీసర్లు దోమ మండలం ఎస్ఐపై ఇద్దరు కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి లేనియెడల ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు జరుపుతాము బాధితునికి న్యాయం జరిగే వరకు పోరాడుతాము.

## ఓ బి సి అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తాను

### – ఓ బి సి రాష్ట్ర మోర్చ అధికార ప్రతినిధిగా రంగుల శంకర్..



మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రం స్వీకరిస్తున్న రంగుల శంకర్

మేడ్చల్ మల్కాజిగిరి – జవహర్ నగర్ జూన్ 22 (తెలంగాణ కెరటం): తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ కు చెందిన రంగుల శంకర్ నేతను నియమించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా రంగుల మాట్లాడుతూ ఓబీసీ ల యొక్క అభ్యున్నతికి, అభివృద్ధికి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానాని అన్నారు. ఇంత పెద్ద బాధ్యత నాపై పెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, జిల్లా బిజెపిపార్టీ ఓబీసీ నాయకులకు ప్రతి కృతజ్ఞతలు తెలిపారు.

## యు పి ఎస్ సి సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ప్రవేశం కొరకై దరఖాస్తుల ఆహ్వానం..




మేడ్చల్ మల్కాజిగిరి, జూన్ 22 (తెలంగాణ కెరటం): యుపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష 2025 కొరకు ఇంటిగ్రేటెడ్ ప్రిలిమ్స్ కం మెయిన్స్ (పి సి ఎం) 2025 బ్యాచ్ లో ప్రవేశ నిమిత్తం జులై 21, 2024 న జరిగే ప్రవేశ పరీక్ష ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగునని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల కన్నా తక్కువ ఉండాలని, ఏదేని డిగ్రీతో అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు కోరబడుతున్నాయని అన్నారు. 2024 – 25 సంవత్సరానికి టీజీఎస్సీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వద్ద (10) నెలల ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రాం ఇవ్వనైనదని, సంబంధిత వెబ్ సైట్లలో ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ 17 జూన్ 24 నుండి 10 జులై 24 వరకు చేసుకోవలసిందిగా వినోద్ కుమార్ తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కులాలపై జరిగే రీసెర్చ్ స్కాలర్షిప్పులను పునరుద్ధించాలి : డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ



తెలంగాణ కెరటం / హనుమకొండ ప్రతినిధి: హనుమకొండ జిల్లా (జూన్ 22) సర్క్యూట్ హౌస్ లోని ఆర్&బి గెస్ట్ హౌస్ లో జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని కలిసిన జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎస్సీ ఎస్టీ కులాలపై రీసెర్చ్ చేసే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ నిలిపివేయడం దారుణంఅన్నారు . వారి కులాలపై రీసెర్చ్ జరిగితేనే పేద కులాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీస్కుంటుంది.

యువతీ యువకులు డబ్బులులేక పై చదువులకు వెళ్లకుండా అర్హులు అనర్హులుగా ఉంటున్నారు. స్కాలర్షిప్లు పిహెచ్డి స్కాలర్షిప్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుంచి నిలిపి వేశారు పీహెచ్డీ చదివే యువతీ యువకులకు స్కాలర్షిప్లు పునరుద్దించేలా చర్యలు తీసుకోవాలి ఎస్సీ ఎస్టీ యువతి యువకులు మంచి చదువులలో బంగారు భవిష్యత్తు ఇవ్వాలని వారిని మంచి స్థాయిలో నిలబెట్టే దిశగా చర్యలు తీసుకొని స్కాలర్షిప్లు వచ్చే విధంగా చేసి వాళ్ళ చదువులకు సహకరించాలని వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టే దిశగా జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ని రామకృష్ణ కోరారు సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ రేపు ప్రధానమంత్రి మోడీ తో మీటింగ్ ఉందన్నారు వారితో మాట్లాడి తప్పకుండా ఇది అమలు చేసే విధంగా చేస్తామని హుస్సేన్ నాయక్ చెప్పడం చాలా ఆనందంగా ఉందని రామకృష్ణ తెలియజేశారు.

## ప్రజాపాలన కేంద్రాలను ఉపయోగించుకోవాలి.

### – జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: ఎన్నికల కోడ్ సందర్భంగా నిలిపివేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలు పునః ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మెదక్ జిల్లాచేగుంట ఎంపీడీవో కార్యాలయంలో గల ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆగిపోయిన ప్రజాపాలన కేంద్రాలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజాపాలన కేంద్రాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

స్థానిక ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో ఉన్న సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాలలో గతంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులలో తప్పొప్పులు ఉన్నట్లయితే ఈ సేవా కేంద్రాల ద్వారా సరిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట చేగుంట మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లను పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాలలో చదివి అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి మర్యాద రుక్మా రెడ్డి , తన సోదరుడు మర్యాద కృష్ణ రెడ్డితో స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల సాధించిన ప్రగతిని, విద్యార్థులు సాధించిన గురుకుల సీట్ల వివరాలను, పాఠశాలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు అబాకస్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, చిల్డ్రన్ బ్యాంకు, గురుకుల, నవోదయ ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు, టి.ఎల్.ఎం తో కృత్యాధార అర్థవంతమైన బోధన వివరాలను తెలియజేసి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థి కృష్ణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మేము కూడా ఇదే పాఠశాలలో చదువుకొని గొప్ప స్థాయికి చేరుకొన్నామని, పాఠ్యపుస్తకాలను భద్రపరచుకోవడాని ఉపయోగపడే స్కూల్ బ్యాగ్ లను పే బ్యాక్ టు ది సొసైటీలో భాగంగా ఇవ్వడం సంతోషంగా ఉందని, మీరు బాగా చదువుకుని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. టీచర్ల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రయ్య, హెచ్.ఎం నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా రెవిన్యూ అధికారులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట,చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుఆకస్మికంగా పరిశీలించారు. చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్,డి.టి విధులకు హాజరు కాలేదని సిబ్బంది ద్వారా తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగారెవిన్యూ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ సమయపాలన,విధుల యందు క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయం పరిశీలించగా అధికారులు సిబ్బంది అందరూ విధులు క్రమశిక్షణగా నిర్వహించడంతో వారిని అభినందించారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు.

## రామాయంపేట మండల మాజీ విద్యాధికారి పెంటపర్తి లక్ష్మారెడ్డి మృతి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన పెంటపర్తి లక్ష్మారెడ్డి (80) అనే మండల విద్యాధికారి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన పెంటపర్తి లక్ష్మారెడ్డి రామాయంపేట మండల ఎంఈఓ గా గత కొన్ని సంవత్సరాలు సేవలందించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు అన్నారు

## మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన

### – ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక:జూన్22,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలం మోతె గ్రామానికి చెందిన బైండ్ల శ్రీకాంత్ ఇటీవలే మరణించారు. మరణించిన శ్రీకాంత్ కి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు శనివారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా 2,00,000 రూపాయల ఇన్సూరెన్స్ చెక్ ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కట్టుతూ ఎంతో అండగా ఉంటూ ప్రతి కుటుంబానికి భరోసా గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజి సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు బోరెం రాజేశ్వర్ ,గెగ్గె యాదగిరి, బిఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## సొంత గూటికి చేరిన బిజెపి నాయకులు పోతుగంటి శ్రీనివాస్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,22 : అనివార్య కారణాల వల్ల గత కొన్ని నెలలుగా పార్టీకి దూరంగా ఉన్న, కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు పోతుగంటి శ్రీనివాస్ శనివారం కోరుట్ల పట్టణ కార్యకర్తల సమావేశంకు విచ్చేసిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు. పోతుగంటి శ్రీనివాస్ తిరిగి బిజెపి పార్టీలో చేరడం పట్ల బిజెపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆదివాసి మహిళా ఈశ్వరమ్మ కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 22): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గల జనరల్ ఆస్పత్రిలో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా మొలచింతలపల్లి ఘటనలో గాయపడిన ఆదివాసి మహిళ ఈశ్వరమ్మను శనివారం బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన మాజీ మంతులు సబిత ఇంద్రారెడ్డి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి గువ్వల బాలరాజు బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలు ఈశ్వరమ్మకు కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ తరపున 1 లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాధ్యతరాలు ఈశ్వరమ్మ పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళపై జరిగిన దాడిని ఖండించిన ఎంపీ. ఎమ్మెల్యే







తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 22): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చెంచు మహిళాను శనివారం నాగర్ కర్నూల్ ఎంపీ డా మల్లు రవి తో కలిసి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి చెంచు మహిళా పై అర్ధరాత్రి కాళ్లు చేతులు కట్టేసి కారం డిజిల్ పోసి పాశవికంగా చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఇటువంటి సంఘటనకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని శిక్షపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని,దోషులకు కఠినమైన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. బాధిత మహిళకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నా లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా మరియుజి గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులను ఉదయం పరామర్శించి వారు కూడా రెండు లక్షల రూపాయలు వాయిత కుటుంబానికి అందజేయడం జరిగిందని, మరియు వారి పిల్లలకు చదువులకు అయ్యే ఖర్చులు కూడా ప్రభుత్వం భరిస్తుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచు కుల్ల రాజేష్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# చదువుని కొనుడే నా... ??

- ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలి...
- రెన్యువల్ చేసుకోని, షిఫ్టింగ్ ఆర్డర్స్ లేకుండా నడిపే ప్రైవేట్ పాఠశాల లను మూసివేయాలి...
- ప్రైవేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు స్టేషనరీ యూనిఫార్మ్ అమ్మకాలను ఆపాలని ఎంఈఓ కార్యాలయంలో సీసీఓ కి వినతి పత్రం...
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి : చాపిలే సాయి క్రిష్ణ






సీసీఒ కి వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు

తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 22: కాగజ్ నగర్ : జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలలో ప్రతీ సంవత్సరం విచ్చల విడిగా ఫీజులు పెంచుతున్నారని, ఫీజులు నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కుమురం భీం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్నగర్ మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో సిసిఓ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయిక్రిష్ణ మాట్లాడుతూ పుస్తకాలు స్టేషనరీ యూనిఫామ్ లు అమ్మ కూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ప్రైవేటు విద్యాసంస్థలు అవేవి పట్టించు కోకుండా స్కూళ్లలోనే నోటు బుక్స్ నుండి పాఠ్యపుస్తకాల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రెన్యువల్ చేసుకోని విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. కొన్ని పాఠశాలలు కాన్సెప్ట్, ఎక్సలెంట్, టాలెంట్ ల వంటి తోకలు తగిలించుకొని అడ్మిషన్లు చేసుకుంటున్నారనీ విద్యాహక్కు చట్టం ప్రకారం ఇది నిషేధం, కావున ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలలో పేద విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలన్నారు. కానీ ఎక్కడా ఇది అమలు జరగడం లేదన్నారు. బస్సుల ఫిట్నెస్ పూర్తికాని పాఠశాలలు కూడా ఉన్నాయి, కొన్ని పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చాలా వరకు ప్రైవేట్ విద్యాసంస్థలు అర్హత లేని టీచర్లతో విద్యా బోధన చేయిస్తున్నారు. ఇంటర్ డిగ్రీ చేసిన వారిని పెట్టుకుని తక్కువ జీతాలు ఇస్తూ, విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారనీ అరకొరవసతులతో ప్రైవేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయి, కనీసం ఆట స్థలం(ప్లే గ్రౌండ్) లేని ప్రైవేట్ విద్యా సంస్థలు 90% పైగా ఉన్నాయన్నారు.

చదువు పూర్తయిన విద్యార్థు లకు టీసీ కావాలంటే అదనంగా వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారనీ దీనిని అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నార న్నారు. కావున ఈ సమస్యలపై ఎంఈఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వసాకె సాయికుమార్, మండల నాయకులు కొట్రంగి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: బిక్కనూర్ పట్టణ కేంద్రంలో గల విజ్ఞాన్ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చే యోగాసనాలు వేయించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల రెస్పాండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి యోగా దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందదాయకమని అన్నారు.

యోగా ద్వారా మానసిక శారీరక ఎదుగుదల ఉంటుందని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఇంచార్జ్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: కామారెడ్డి పట్టణంలోని మైనారిటీ బాలికల వసతి గృహాన్ని శనివారం ఇంచార్జ్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్ సందర్శించారు. స్టోర్ రూమ్ను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థినిలు తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రణీత, అధికారులు పాల్గొన్నారు.

## గొల్పర్తి మత్స్యశాఖ అధ్యక్షునిగా తొంటవలి యాదగిరి ఎన్నిక.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామంలో మత్స్యశాఖ అధ్యక్షునికి ఎన్నికలు జరిగాయి. మొత్తం 121 మత్స్య సహకార సంఘం సభ్యులు ఉండగా అందులో ఐదుగురు పోటీ చేయడం జరిగింది. తొంటవలి యాదగిరి అలియాస్ మట్టి 59 ఓట్లతో గెలవడం జరిగింది. ఈమెరకు భారీ మెజార్టీతో గెలిచిన యాదగిరి గుల్పర్తి మత్స్యశాఖ మెంబర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ శ్రీరాంనగర్ కాలనీ లో అపోలో డైగ్నోస్టిక్స్ ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ శ్రీరాంనగర్ కాలనీ లో అపోలో డైగ్నోస్టిక్స్ ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఏ రోగానికైనా సరియైన చికిత్స జరగాలంటే అందులో రోగనిర్ధారణ పరీక్ష ముఖ్యం వైద్య పరీక్షలు అత్యాధునికమైన టెక్నాలజీతో కూడిన పరికరాలు ఉపయోగించి సరియైన నిర్ధారణ జరుగుతేనే సరియైన వైద్యం అందుతుందికామారెడ్డి పట్టణంలో అపోలో సంస్థ వారు డైగ్నోస్టిక్ సెంటర్ పెట్టడం మరియు నాణ్యమైన వైద్య పరీక్షలు అతి తక్కువ ధరలకు అందించడం సంతోషకారం.అపోలో సంస్థ ద్వారా నీరుపేదలకు ప్రత్యేక డిస్కౌంట్ చేసి వైద్య పరీక్షలు అందించాలని ఆ సంస్థ వారిని వారిని కోరారు

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన బిజెపి నాయకుడు.



మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు లింగబత్తుల యాకసాయన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏకకాలంలో రైతు రుణమాఫీ హర్షణీయం

**– మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22: తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండగ చేయడమే కాంగ్రెస్ విధానమని వ్యవసాయాన్ని దండగా కాకుండా పండుగ చేయాలనే లక్ష్యంతో 2022 మే 6న వరంగల్ సభలో రైతు డిక్లేరేషన్ రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలను ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలని నిర్ణయించడంతో రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమలుకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గత పదేళ్లలో నాలుగు విడుతల్లో రుణమాఫి చేస్తామని చెప్పి రైతులకు పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదన్నారు ప్రభుత్వం గతంలోనే ప్రకటించినట్లుగా ఆగస్టు 15వ తేదీ లోగానే రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తోందనడానికి ఇదే నిదర్శనమన్నారు దీంతో రైతులకు రుణమాఫి పై భరోసా వచ్చిందని రైతు సంక్షేమ అమలుకు అపన్నహస్తం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ,మంత్రిమండలికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి జిల్లా రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# ముగిసిన సమావేశం మండల సర్వసభ్య సమావేశం.

**– హాజరు కాని పలు శాఖల అధికారులు.**






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: మెదక్ జిల్లా రామాయంపేట మండలం సర్వసభ్య సమావేశం ఇక ముగిసింది. ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ఈనెలతో ముగియడం తో జరిగిన సర్వసభ్య సమావేశం ఇక ముగిసింది. ఈ సందర్భంగా శనివారం రామాయంపేట మండల కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ట్రాన్స్కో నిర్లక్ష్యంపై నిలదీసిన తొనిగండ్ల ఎంపీటీసీ నాగులు 200 యూనిట్ల ఉచిత కరెంటు పై ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు అత్యధిక కరెంట్ బిల్లు రావడం జరుగుతుందని ఆయన అన్నారు దీనిపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ట్రాన్స్కో అధికారులనుఆయన ప్రశ్నించారు ఈ విషయంపై రామాయంపేట ట్రాన్స్కో ఏ ఈ పెంటయ్య నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన వెబ్సైట్ ఇంతవరకు ఓపెన్ కాలేదని తెలిపారు వెబ్సైట్ ప్రారంభం కాగానే సమస్యలని తీరిపోతాయని ఆయన అన్నారు ఎంపీటీసీ నాగులు మాత్రం అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ప్రభుత్వం ఇచ్చిన మాటను పెడుతున్న పట్టిస్తున్నారని ఆయన అన్నారు అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వాన్ని కూడా చెడ్డ పేరు వస్తుందని అందుకే ఇండ్లకు రైతులకు అధిక బిల్లు రాకుండా వెంటనే వెబ్సైట్ ద్వారా ఉచిత కరెంటు 200 యూనిట్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు రామాయంపేట మండలంలో 150 పైగా చెరువులు కుంటలు ఉన్నాయని వాటి మరమ్మత్తులకు ఎటువంటి అవసరం లేదని ఇరిగేషన్ ఏఈ కుషాల్ తెలిపారు సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని కుంటలకు చెర్లకు కట్టెలు ప్రతిష్టంగా ఉన్నాయని మిషన్ కాకతీయ ద్వారా ఏర్పాటు చేయడం వల్ల వర్షాల వల్ల విపత్తుల ఏర్పడ్డ నీటిపారుదల శాఖ అప్రమత్తంగా ఉందని ఆయన అన్నారు మండలంలోని అన్ని చేర్లకు కూడా కుంటలకు ఎలాంటి బుంగలు కట్టలు తెగిన దాఖలాలు లేవని వర్షాలు పడే ఎటువంటి ప్రమాదం జరగదని నీరు చెరువులో నిల్వ ఉంటుందని అని ఏ ఈ కుషాల్ అన్నారు మండలంలోని ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహారాన్ని చిన్నపిల్లల కోసం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే గర్భవతులకు బాలింతలకు సైతం పౌష్టికాహారం అందజేస్తున్నాం అనితెలిపారు చివరి సర్వ సమావేశానికి సమావేశానికి ఎక్సైజ్ శాఖ ఆర్టీసీ అటవీశాఖ హాజరు కాలేదు చెప్తారు మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బిక్షపతి తో పాటు వైసిపి స్రవంతి ఎంపీడీవో సాజిలోద్దిన్ రామాయంపేట మండల ఆర్ ఐ రాజు ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు పంచాయతీ సెక్రెటరీ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ ఇంటింటా సర్వే 97 శాతం పూర్తి.

**– రాబోవు రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సర్వే పూర్తి చేయాలి.**

**– క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి.**

**– మిషన్ భగీరథ ఇంటింటా సర్వే పై ఎంపీడీవోలు,ఎం.పీ ఓ మిషన్ భగీరథ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించిన కలెక్టర్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: మెదక్ జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మెదక్ జిల్లా మిషన్ భగీరథ. నల్లా కనెక్షన్ల పై ఇంటింటా సర్వే నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు ప్రతి ఇంటికి అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలు కలవని. తాగు సరఫరా లేని ఆవాసాలు, ప్రాంతాలు,ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించిందని దీన్ని క్షేత్రస్థాయిలో నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసే దిశగా బాధ్యతగా పనిచేయాలన్నారు.

ఈ గూగుల్ మీట్ లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,సంబంధిత ఎంపీడీవోలు,ఎంపిఓలు,మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# ఊరుకొండపేట శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులను పీడుస్తున్న గజ దొంగలుగా మారిన అయ్యగార్లు





నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామం

ఉరుకొండ పేట మాజీ సర్పంచ్ అనిత నాగోజి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకుని ఆలయ ఈవో ఎండోమెంట్ అధికారులు. అడ్డగోలు వసూలు చేస్తూ భక్తులకు భయపడేస్తూ భక్తులు ఇదేమి ని అడిగితే మీ ఇష్టం ఉన్నచోట చెప్పుకో ఎవరు ఏం చేయలేరు పైసలు ఇచ్చి రథం చేస్తాం లేకపోతే వెళ్ళిపో అంటూ భక్తులకు బెదిరింపు. దీనిపైన జిల్లా కలెక్టర్.ఎండోమెంట్ ఉన్నంత అధికారులు స్పందించి తక్షణమే అయ్యగార్లపై చర్యలు తీసుకోవాలని ఊర్కొండ పెట్ మాజీ సర్పంచ్ అనిత నాగోజి డిమాండ్. ఇట్టి విషయంపై పై అధికారులు చర్య తీసుకుని ఎడల దీనిపైన ఆలయం దగ్గర ధర్నా చేస్తామని పత్రిక ముఖ్యంగా తెలియజేశారు మాజీ సర్పంచ్ అనిత నాగోజి ఊరుకొండపేట దేవస్థానం దగ్గర అర్చకులు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు ఉంది వ్యవహారం ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో అర్చకులు భక్తుల దగ్గర బలవంతంగా లిసత్యనారాయణ స్వామి వ్రతంలి దగ్గర 500 రూపాయల నుండి 1000 రూపాయలు అదేవిదంగా లివాహన పూజలలి దగ్గర 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు వసులు చేస్తున్నారు. అర్చకుల నిలువు దోపిడి పైన భక్తులు ఆలయ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన ఇక్కడి ఆలయ అధికారులు చూసి చూడనట్లు ఉండడం వల్ల భక్తులు తీవ్రనిరాశకు గురవుతున్నారు

## మినీ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల గడువు పెంపు

**– జూలై 1 వరకు అవకాశం.**

**– రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 22: జిల్లాలోని కౌడిపల్లి, మెదక్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు జులై ఒకటి వరకు పెంచినట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, రెండవ తరగతి నుండి 5 వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో గల ఖాళీల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలు జనన, కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్లు తీసుకొని ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సీబీఎస్ఈ విధానంలో విద్యా బోధన ఉంటుందని, ఈ చక్కటి అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## చొప్పదండి ఎమ్మెల్యే ను పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,22 : చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం భార్య ఇటీవల మరణించగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం హైదరాబాదులో మేడిపల్లి సత్యం నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ మిత్రుడు మేడిపల్లి సత్యం భార్య ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వారి కుటుంబ సభ్యులకు ఈ సమయంలో భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని వేడుకుంటున్నట్లు తెలిపారు.

## జూన్ 25 న ఐ టి సి. లిమిటెడ్ వారి జాబ్ మేళా

### ప్రిన్సిపల్ సత్యనారాయణ

ప్రభుత్వ ఐ.టి.ఐ గద్వాల్, అగ్రకల్చం మార్కెట యార్డ్, జోగులాంబ గద్వాల జిల్లా నందు ఐ టి సి. లిమిటెడ్, మనోహరాబాద్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25న జాబ్ మేళా నిర్వహించబడుతుందని ప్రిన్సిపల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఐ.టి.ఐ, ఒకేషనల్ కోర్సులు పాసైన 18 నుండి 28 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్ తీసుకొని ఈనెల 25 నాడు ఉదయం 10:00 గంటలకు గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల్ నందు హాజరు కాగలరని జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలిపారు. జాబ్ మేళాకు సంబందించిన మరిన్ని వివరాల కొరకు 9110523925, 8341441763 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.

**దొంగతనాల నిరోధానికి పూర్తిస్థాయిలో నిఘా: జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు**



జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్య%శ%గా పని చేస్తామని జిల్లా ఎస్పి తోట శ్రీనివాస రావు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, విద్వేషాలను రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అని అన్నారు. మహిళలు రక్షణ కోసం, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని, అలగే దొంగతనాల నిరోధానికి మరిన్ని సి సి. కెమేరాలు ఏర్పాటు చేయించడం తో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చొరవ తీసుకుంటానని అన్నారు. చెడు పనులను ఎవరు ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని ఎస్పీ అన్నారు. ఈ మీడియా సమావేశం లో డీ.ఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

# సినిమా

## రాజమౌళి సినిమా వల్లే పేరొచ్చింది




దర్శక ధీరుడు రాజమౌళిసినిమా అంటే ఏ రేంజ్ లో క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు సాధారణంగా ఏదైనా సినిమా విడుదలైనప్పుడు ఏదో ఒక వర్గం ప్రేక్షకులకు ఆ సినిమా బాగా నచ్చేస్తూ ఉంటుంది కానీ రాజమౌళిసినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సక్సెస్ సాధిస్తూ ఉంటుంది. ఇక కేవలం ప్రేక్షకులను మెప్పించడమే కాదు.. నిర్మాతలకు లాభాల పంట పండిస్తూ ఉంటుంది. అదే సమయంలో అటు ఇండస్ట్రీలో ఉన్న రికార్డులు అన్నింటినీ కూడా తుడిచి పెట్టేస్తూ ఉంటుంది. ఇలా ఇప్పటివరకు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన సినిమాలు ఎన్నో ఉన్నాయి. అందుకే ఇక జక్కన్న దర్శకత్వంలో తెరకెక్కబోయే సినిమాల్లో ఒక్క ఛాన్స్ వస్తే చాలు అని మహామహా స్టార్ హీరోలు సైతం కోరుకుంటూ ఉంటారు. రాజమౌళి సినిమాలో ఒక పాత్రలో నటించారు అంటే చాలు ఇక వారికి ఊహించని రేంజ్ లో గుర్తింపు వస్తూ ఉంటుంది. అయితే తనకు కూడా ఇలా రాజమౌళిసినిమా కారణంగానే ఒక్కసారిగా గుర్తింపు వచ్చేసింది అంటూ చెప్పుకొచ్చాడు ఒక నటుడు. ఆయన ఎవరో కాదు దేవ్ గిల్. అదేనండి రామ్ చరణ్ హీరోగా నటించిన మగధీర సినిమాలో రణదేవ్ బిల్లాగా నటించి తన విలనిజంతో ఆకట్టుకున్న నటుడు. ఇటీవలే ఒక సినిమా ఈవెంట్లో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దర్శకధీరుడు రాజమౌళి వల్లే నటుడిగా నాకు మంచి గుర్తింపు వచ్చింది. 15 ఏళ్ళ క్రితమే ఆయన దర్శకత్వంలో నటించే ఛాన్స్ రావడం అదృష్టం అంటూ చెప్పుకొచ్చాడు.

## విలన్ పాత్రలు ఎలా ఉండాలో చెప్పిన విజయ్ సేతుపతి



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో ఒకడు విజయ్ సేతుపతి ఇటీవలే మహారాజ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో మంచి స్పందన రాబట్టుకుంటోంది. ఇప్పటికే రూ.50 కోట్ల మార్క్‌ను దాటి బాక్సాఫీస్ వద్ద సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. సినిమా ఎక్కువ మంది ప్రేక్షకులను రీచ్ అయ్యేలా విజయ్ సేతుపతి టీం ప్రమోషన్స్ చేస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో విలన్ రోల్స్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు ఎలా ఉండాలో చెప్పుకొచ్చాడు మక్కళ్ సెల్వన్. సిల్వర్ స్క్రీన్‌పై విలన్ రోల్స్ చేయాలంటే చేసేందుకు ఇష్టపడని కొన్ని పనులున్నాయా..? అనే ప్రశ్నకు విజయ్ సేతుపతి స్పందిస్తూ.. చాలా విషయాలు ఉంటాయి.. అది కథలు ఎలా చెప్పబడుతున్నాయనే దానిపై ఆధారపడి ఉంటుంది. జనాలు ఎలాంటి కథనైనా చెప్పొచ్చు. కానీ ఆ కథలో నైతికత ఉండాలి..విలన్ పాత్రైనా సరే కొన్ని విలువలుండాలి. ఆ పాత్ర ఎవరి మనోభావాలను దెబ్బతీయకూడదు. నటీనటులు, డైరెక్టర్లు భిన్న అభిప్రాయాలు, భావోద్వేగాలు కలిగి ఉంటారు. కానీ ఓ సినిమా చేసేటప్పుడు అందరికీ కోసం తీయాల్సి ఉంటుంది. మనం జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంది. ఉదాహరణకు మూఢ నమ్మకాలకు సపోర్టుగా ఉండకపోతే.. కొన్ని సార్లు ఏది మంచో చెప్పడానికి చెడ్డ విషయాలను చూపించాల్సి వస్తుంది. ఇక్కడ కూడా కొన్ని నైతిక విలువలుంటాయి. ఎందుకంటే సినిమా జనాలను ప్రభావితం చేసే అవకాశాలు ఎక్కువగా ఉండటమే.



## నాగశౌర్యకు షాక్ ఇచ్చిన నిర్మాణ సంస్థ?

టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఒక మంచి గుర్తింపును ఏర్పరచుకున్న యువ నటులలో నాగశౌర్య ఒకరు. ఈయన కెరియర్ ప్రారంభంలో కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రలో నటించిన ఆ తర్వాత హీరో గా కెరియర్ ను మొదలు పెట్టాడు. అందులో భాగంగా ఈయన నటించిన ఛలోసినిమా సూపర్ సక్సెస్ కావడంతో ఈయనకు మంచి గుర్తింపు తెలుగు సినీ పరిశ్రమలో లభించింది. ఇకపోతే ఈ మధ్యకాలంలో ఈయన నటించిన చాలా వరకు సినిమాలు బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. ఈయన వరుసగా వరుడు కావలెను , కృష్ణ వ్రింద విహారి , పలానా అబ్బాయి పలానా అమ్మాయి , రంగబలి సినిమాలతో వరుసగా అపజాయలను ఎదుర్కొన్నాడు. ఇకపోతే పోయిన సంవత్సరం విడుదల అయిన పక్కా కమర్షియల్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ అయినటువంటి రంగబలి సినిమాపై నాగ శౌర్య భారీ అంచనాలు పెట్టుకున్నాడు. అలాగే ఈ సినిమాకు అద్భుతమైన ప్రమోషన్ లను కూడా చేశాడు. మంచి అంచనాల నడుమ విడుదల ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఈ మూవీ కి పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టిన ఈ దర్శకుడిలో మంచి టాలెంట్ ఉంది అని గ్రహించిన నాగశౌర్య ఈయనకు మరో అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా రంగబలి సినిమాను నిర్మించిన బ్యానర్ అయినటువంటి ఎస్ ఎల్ వి సినిమాస్ బ్యానర్ మరోసారి నాగశౌర్య హీరోగా పవన్ దర్శకత్వంలో మరో మూవీ ని తెరకెక్కించబోతున్నట్లు వార్తలు వచ్చాయి.





## నా కెరీర్‌లో చెత్త సినిమా అదే

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య, దిగ్గజ దర్శకుడు మురుగదాస్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం గజిని(). అసిన్?తో పాటు నయనతార ఇందులో కథానాయికలుగా నటించారు. 2005లో వచ్చిన ఈ చిత్రం సూర్య కెరీర్‌లోనే ఆల్‌టైం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాపై తాజాగా హీరోయిన్ నయనతార ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. గజిని సినిమాలో చిత్ర అనే డాక్టర్ పాత్రలో నయన్ నటించింది. అయితే ఈ పాత్ర తన మూవీ కెరీర్?లోనే అత్యంత చెత్త ఎంపిక అంటూ వ్యాఖ్యానించింది. తాను ఇప్పటివరకు చేసిన సినిమాలలో గజిని సినిమానే నాకు చెత్త ఎంపిక. ఈ సినిమాలో నటించినందుకు ఇప్పటికి కూడా చింతిస్తుంటాను. ఈ మూవీలో తన పాత్రను మేకర్స్ చెప్పినట్లుగా చిత్రీకరించలేదని, తనను చెత్తగా ఫోటోలు తీశారంటూ తెలిపింది. అయితే ఆ సమయంలో తాను ఇవేమి పట్టించుకోలేదని దాన్ని కెరీర్‌లో లెర్నింగ్ ప్రాసెస్? అనుకున్నానని వెల్లడించింది. ఇక నయనతార సినిమాల విషయానికి వస్తే.. గతేడాది జవాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది. షారుక్?– అట్లీ కాంబోలో వచ్చిన ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి అక్కడ కూడా మంచి ఫ్యాన్? ఫాలోయింగ్? సంపాదించుకుంది.

## ‘కాలా’కు అరుదైన గౌరవం

‘నేల నీకు అధికారం.. అది మాకు జీవితం” అంటూ తాము జీవించే నేలను దక్కించుకోవడానికి ప్రజల్లో స్ఫూర్తినింపే కరికాలుడుగా ‘కాలా’ చిత్రంలో కనిపించి మంచి ప్రశంసలు అందుకున్నారు అగ్రకథానాయకుడు రజనీకాంత్. ఆయన ప్రధాన పాత్రలో పా.రంజిత్ తెరకెక్కించిన చిత్రమిది. 2018లో విడుదలైన ఈ యాక్షన్ చిత్రం బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. అయినా అధికారం కోసం ఉన్నత.. అణగారిన వర్గాల మధ్య జరిగే పోరాటాన్ని చూపించిన విధానం ప్రేక్షకులను మెప్పించింది. తాజాగా ఈ సినిమాకు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటిష్‌ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ సైట్ అండ్ సౌండ్ మ్యాగజైన్‌లో 21వ శతాబ్దపు అద్భుతమైన 25 చిత్రాల జాబితాలో ‘కాలా’కు స్థానం లభించింది. దీంతో పాటు ఈ మ్యాగజైన్‌లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ చిత్రమిదే కావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అనేక చిత్రాలను విశ్లేషించి విడుదల చేసిన ఈ జాబితాలో ‘ఓల్డ్ బాయ్’, ‘గెట్ అవుట్’ లాంటి సినిమాలు ఉన్నాయి. ”21వ శతాబ్దం నాలుగు భాగాల్లో ఒక భాగం ముగింపుకు వచ్చిన నేపథ్యంలో మా దగ్గర ఉన్న 25మంది అత్యుత్తమ సినీ విమర్శకుల విశ్లేషణ ఆధారంగా ఈ అరుదైన మైలురాయిని ఆవిష్కరిస్తున్నాం. 2000–2024 మధ్య వచ్చిన సినిమాల్లో అన్ని విభాగాల్లోనూ మంచి ప్రదర్శన కలిగిన 25 చిత్రాలను ఎంపిక చేశాం. ప్రతి సంవత్సరం ఒక్కో సినిమాను తీసుకున్నాం” అని బీఎఫ్ఐ ఓ ప్రకటనలో తెలిపింది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net